మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
మంగళవారం 9 జూలై 2024 పేజీలు 8

## ప్లాస్టిక్ బాటిల్‌తో వెళ్లినందుకు 2 వేలు ఫైన్




**అమ్రాబాద్, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ ఫ్రీ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గా మార్చేందుకు ఫారెస్ట్ అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే శ్రీశైలం – హైదారాబాద్ ప్రధాన రహదారిపై గల షాప్ ఒనర్లకు ప్లాస్టిక్ వస్తువులు అమ్మరాధని నోటీసులు జారీ చేశారు. కుర్ కురే, ప్లాస్టిక్ కవర్లు కల్గిన బిస్కట్ ప్యాకెట్ లను, హాఫ్ లీటర్, లీటర్ వాటర్ బాటిల్స్, ఇతర కూల్ డ్రింక్స్ బాటిల్స్ నిషేధించారు. రెండు లీటర్ల వాటర్ బాటిల్స్ మాత్రం అనుమతించారు. ఆర్టీసి బస్సులలో ఇచ్చే ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ సైతం మన్ననూర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించి తిరుగు ప్రయాణంలో అందిస్తున్నారు. శ్రీశైలం రహదారి వెంట ఫారెస్ట్ పెట్రోలింగ్ సిబ్బంది తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో సోమవారం మహారాష్ట్రకు చెందిన దినేష్ మంగళ్ అనే వ్యక్తి బహిభూమికై ప్లాస్టిక్ వాటర్ బాటిల్ తో అడవిలోకి వెళ్ళాడు. చెకింగ్ లో గుర్తించిన ఫారెస్ట్ అధికారులు 2 వేల రూ. ఫైన్ వేశారు.



# అభివృద్ధి చేయండి.. ఆరోపణ ఆపండి

- పాలమూరు అభివృద్ధికి నిరంతరం శ్రమించా
- అభివృద్ధి పనులు చూస్తే శ్రీనివాస్ గౌడ్ కనిపిస్తాడు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** బస్టాండ్ వద్ద నిర్మిస్తున్న టూరిజం హోటల్ ను 99 ఏండ్లు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ లీజుకు తీసుకున్నారని మంత్రి జూపల్లి చెప్పిన మాటల్లో వాస్తవం లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీదే ఉంది కదా.. నిరూపించండి.. నేను ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను.. హాస్పిటల్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ హోటల్ ఉంటె రోగులకు వారి కోసం వచ్చిన బంధువులకు ఉపయోగ పడుతుంది అని భావించాను ప్రతి ఒక కార్యక్రమం ప్రజల కోసమే చేశాను తప్ప తన స్వలాభం కోసం ఎక్కడ ఎలాంటి నిర్మాణాలకు పూనుకోలేదన్నారు. ఐటీ కంపెనీలలో ప్రజలు, ఉద్యోగులు వేడుకలు, సమావేశాలు పెట్టుకునేందుకు అవసరం అయినా వసతులు అందులో ఉన్నాయ్.అని ఇవి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోకుండా కేవలం తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా నా ఫోటో లతో ఉన్న బ్యానర్ లు ఉంటె చించి వేస్తున్నారు.. బ్యానర్ చించ వచ్చు.. కానీ ప్రజల గుండెల నుంచి నన్ను చెరపలేరు అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ లో ఐటీ కారిడార్.. జంక్షన్స్.. ట్యాంక్ బండ్..కెసిఆర్ ఎకో పార్క్.. మెడికల్ కాలేజీ.. పెద్ద ఎత్తున గురుకులాలు తీసుకువచ్చినా.. మహబూబ్ నగర్ లో జరిగిన అభివృద్ధి చుస్తే ప్రజలకి శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు గుర్తుకు వస్తారు అని ఆయన పేర్కొన్నారు. మీరు దృష్టి పెట్టాల్సింది పాలమూరు అభివృద్ధి పైన.. మిమ్మల్ని గెలిపించిన ప్రజల సంక్షేమము కోసం దృష్టి పెట్టండి.. తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి. అధికారంలోకి ఇప్పుడే వచ్చారు.. సమయం ఇద్దాం అనుకున్న కానీ పదే పదే తప్పుడు ప్రచారం చేస్తుండటంతో మాట్లాడాలిసి వచ్చిందన్నారు. స్టేడియం లో సింథటిక్ ట్రాక్.. స్పోర్ట్స్ హాస్టల్.. ఇండోర్ స్టేడియంలో ఏసీ పనులు పూర్తి చేస్తే క్రీడాకారులకు ప్రయోజనం కలుగుతుంది తెలిపారు. ట్యాంక్ బండ్ వద్ద ఐల్యాండ్.. చిన్నపిల్లలా పార్క్.. కెసిఆర్ ఏకో పార్కులో బర్డ్ ఎన్‌స్లోజర్..ఫ్రూట్ మార్కెట్.. హజ్ హౌస్.. మైనారిటీ పాఠశాలలు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేయాలి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జేయెన్టియూ క్యాంపస్ మంజూరు చేసి జీవో జారీ చేసిన ఇప్పటి వరకు దాని ఊసు ఎత్తడం లేదు అంటూ విమర్శించారు. మన్యంకొండ రోప్ వే పనులు ప్రారంభం కాలేదు.. దేవాలయ ఆవరణలో పనులు నిలిచిపోయాయి అన్నారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయించిన ఆ పనులు అసలు ప్రారంభించలేదని, మహబూబ్ నగర్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిపివేశారు. వాటిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలి కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం నిధులు విడుదల ఐనా పనుల గురించి ఆలోచన చేయడం లేదు అని వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించాలని కోరారు. హన్వాడ మండలంలో చెక్ డ్యాముల పనులకు మిగతా 2లో

## ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రాజాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ వస్తుందని, పేద ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధియే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం దాదాపు మిగతా 2లో

## గ్రామీణ ప్రాంతంలో ఆడపిల్లలు చదువుకు దూరం కావద్దు

- ఎంపీ డీకే అరుణ
- విద్యార్థులు ఇష్టంతో చదివి ఒక లక్ష్యాన్ని సాధించాలి- ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పసుపుల గ్రామ శివారులో కస్తూర్బా గాంధీ పాఠశాలను మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డితో కలిసి పాఠశాలను ప్రారంభించారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలో చదువుతూ ఇటు తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామాలకు మంచి పేరు తీసుకోవచ్చు గుర్తింపు పొందాలని అన్నారు గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు చదువుకు దూరం కాకూడదని ప్రతి మండలానికి ఒక కస్తూర్బా పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిసిడిఓ అను రాధ, తాహసిల్దార్ సునీత, ఎంపీడీవో పావని, ఎంఈఓ అంజలి, ఎస్ఓ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, అఖిలపక్ష నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటా ఇన్నోవేషన్ ప్రచార గోడపత్రిక ఆవిష్కరణ

- ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను వాట్సప్ ద్వారా పంపాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** స్థానిక సమస్యలను పరిష్కరించే దిశగా ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణలను రూపొందించి వాట్సప్ ద్వారా పంపాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణ ప్రచార గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని మిగతా 2లో



## అభివృద్ధి చేయండి.. ఆరోపణ ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

టెండర్లు పూర్తి అయ్యాయి.. వాటిని పూర్తి చేస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుంది. మహబూబ్ నగర్ ప్రతిష్ఠ పెంచే విధంగా పని చేయాలి.. అవేమి పట్టించుకోకుండా కేవలం రాజకీయం చేయడం తగదు అన్నారు. కోట్ల పనులు మంజూరు చేయించాను.. కొన్ని పనులు ప్రారంభమై మధ్యలో నిలిచిపోయాయి..కొన్ని పనులు ప్రారంభం కావాల్సి ఉంది.. అవి పూర్తి చేసేందుకు ప్రయత్నించండి. మహబూబ్ నగర్ ప్రజలరా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారం అసలు నమ్మవద్దు అంటూ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి..సంక్షేమం గురించి ఆలోచన చేయడం వారు మానేశారు. కేవలం రాజకీయ మాత్రమే చేస్తున్నట్లు వారు విమర్శించారు. పదేండ్లు కష్టపడి మహబూబ్ నగర్ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తే నా మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఇప్పటి వరకు ఎవరైనా ఇంత అభివృద్ధి చేసారా..?? ఆలోచన చేయాలి. ఎన్నికలు అయిపోయాయి.. రాజకీయాలు.. తప్పుడు ప్రచారం పక్కకు పెట్టి అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి. రాజకీయాలు వద్దు అన్నారు. నాయకులు మారినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి ఏం కాదు.. క్షేత్ర స్థాయిలో క్యాడర్ గట్టిగా ఉంది.. పార్టీ అధికారంలోకి వస్తుంది. భవిష్యత్తు టిఆర్ స్ దే అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య,పట్టణ అధ్యక్షులు శివరాజ్, కౌన్సిలర్ లు గణేష్, రామ్, అనంత రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

(మొదటిపేజీ తరువాయి)



40 లక్షలకు పైగా విలువచేసే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేషన్ ప్రచార గోడపత్రిక ఆవిష్కరణ

(మొదటిపేజీ తరువాయి)

గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పలు ఆవిష్కరణల ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు, స్థానిక సమస్యలు పరిష్కరించే దిశగా తదితర అంశాల ఆవిష్కరణలను రూపొందించి ఆగస్టు 3వ తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రదర్శన యొక్క అవిష్కరణపై రెండు నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ నాలుగు ఫోటోలు, 100 పదాలతో ఆసక్తి గల ఔత్సాహికులు 91006-78543 నెంబర్‌కు వాట్సప్ ద్వారా వృత్తి, ఊరి పేరు, జిల్లా పేరుతో వివరాలను పంపించాలన్నారు. ఆవిష్కరణలు ఆగస్టు 3లోగా పంపాల్సివుందని కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు దరఖాస్తు చేయుటపై సమాచారం క్షేత్రస్థాయి వరకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇ డిస్టిక్ మేనేజర్ నరేష్, పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కలిసిన ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** పార్లమెంటు ఎన్నికల్లో ఘన విజయం సాధించి కేంద్రంలో ప్రధాన మంత్రి నరేం ద్ర మోడీ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభు త్వంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తో కలిసి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను అందజేసిన సేవ రత్న అవార్డు గ్రహీత,బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ సంతోష్





**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య సిబ్బంది హాజరు పట్టికను, స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేసి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స కై వచ్చిన రోగులను పలకరించారు. ఆసుపత్రి పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ వారి గురించి వాకబు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయు సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, ప్రజలకు సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ప్రసవాల సంఖ్యను పెంచాలని, వంద శాంతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి డెంగీ, మలేరియా లాంటి వ్యాధుల కు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలాన్నారు. అనంతరం ఫార్మసీ స్టోర్ పరిశీలించడం జరిగింది.ల్యాబ్ టెస్ట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టాక్ రిజిస్టర్ మరియు సిజనల్ వ్యాధులకు సంబందించిన మందుల స్టాక్ ను పరిశీలించారు. గ్రామాలలో ఎన్‌సిడి కార్యక్రమం క్రింద 30 సంవత్సరాలకు పైబడిన వారిని గుర్తించి వారిలోలో బి.పి,షుగర్ లాంటి వ్యాధులను గుర్తించి అవసరమైన మందులు అందజేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే పేషంట్‌లకు స్వచ్ఛమైన త్రాగునీటి సదుపాయాలు కల్పించాలని వైద్య సిబ్బందికి కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గ్యాని వెంకట్ రాజు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అనందయ్య, ఫార్మసిస్ట్ శ్రీహరి, ల్యాబ్ టెక్నీషియన్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడండి

## - కృష్ణ సాగర్‌ను సన్మానించిన ముత్తూట్ ఫిన్ కార్ప్ వనపర్తి బ్రాంచ్ మేనేజర్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మొక్కలు నాటి పర్యావరణ కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ముత్తూట్ ఫిన్ కార్ప్ గోల్డ్ బ్యాంకుకు విచ్చేసిన సాగర్ స్నేక్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కృష్ణ సాగర్‌ను ముత్తూట్ ఫిన్ కార్ప్ వనపర్తి బ్రాంచ్ మేనేజర్ శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ గోల్డ్ బ్రాంచ్ మేనేజర్ నరసింహ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకొని అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర ప్రారంభించి ఎన్నో గ్రామాలలో పర్యావరణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కృష్ణసాగర్ కృషి అభినందనీయమని ఆయన అన్నారు. స్నేక్ సొసైటీ అధ్యక్షుడు కృష్ణసాగర్ మాట్లాడుతూ ఒక మొక్కను నాటడం వల్ల 20 బైకుల నుండి వెలువడే కాలుష్యాన్ని ఒక చెట్టు పీల్చుకోగలదని అన్నారు. చెట్లు నాటడం వల్ల సరైన కాలంలో వర్షాలు కురుస్తాయని, మనుషులు కూడా మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పర్యావరణాన్ని కాపాడడం కోసం మీ ఇంట్లో ఖాళీ స్థలాలలో మామిడి, జామ, ఉసిరి, రావి, వేప, సీత ఫలం వివిధ రకాల పండ్ల చెట్లు నాటాలని అన్నారు. పర్యావరణ రక్షణలో భాగంగా ప్రతి ఆదివారం ఒక గ్రామంలో ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించి మొక్కలు నాటుతున్నానని తెలిపారు. ముత్తూట్ ఫిన్ కార్ప్ అసిస్టెంట్ మేనేజర్ యాదగిరి, స్టాఫ్ రాఘవ్, అంజలి, ఆంజనేయులు, కస్టమర్స్, హెూంగార్డు నరసింహ లక్ష్మి, రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌకుంట్ల మండల కేంద్రంలో ఎల్‌ఈడి లైట్లు ఏర్పాటు





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవర్‌కద్ర నియోజకవర్గం కౌకుంట్ల.మండల కేంద్రంలోని సోమవారం నాడు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి.మధుసూ దన్ రెడ్డి జిఎంఆర్ నిధులతో మన గ్రామంలో మొదటి విడతలో భాగంగా ఎల్‌ఈడి లైట్లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు తెలిపారు. కిషన్ రావు మాట్లా డుతూ దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూ దన్ రెడ్డికి మా గ్రామంలో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తునట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు మాజీ ఎంపిటిసి సభ్యులు ఆంజనేయులు.యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్. విద్యుత్ శాఖ లైన్మెన్ నరసింహులు, కాంగ్రెస్ నాయకులు బేరి బాలకిష్టన్న. బదుగుల శ్రీనివాసరెడ్డి. బదుగుల విష్ణువర్ధన్ రెడ్డి .గాండ్ల రమేష్ బేరి నాగన్న. పాల్గొన్నారు.

## దండోరా జండా ఆవిష్కరణ



**ఐజ మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దండోరా జండా ఆవిష్కరణను దండోరా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. జండా ఆవిష్కరణ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రకాశం జిల్లా, ఈదు మూడి గ్రామములో 20 మంది యువకులతో జులై 7 1994లో ఆవిర్భవించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా వక్తలు మాట్లాడారు. మాదిగ హక్కుల దండోరా ఉద్యమాల ద్వారా తన హక్కుల్ని, అన్యానికి గురైన వారి పట్ల అండగా నిలబడి పోరాటం చేసే క్రమంలో దండోరా ఉద్యమాన్ని చూసి మిగతా కులాలు కూడా తమ హక్కుల కొరకు సంఘటితమై కుల సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు. సమాజంలో రాజకీయంగా ఆర్థికంగా వారి హక్కుల కొరకు పోరాటం చేస్తూ ఉద్యమిస్తున్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా అలుపారుగాని పోరాటం చేస్తూ అన్ని కుల ఉద్యమాలకు సంఘీభావం ప్రకటిస్తూ తన జాతి హక్కుల కొరకు నిరంతర%శీ% పోరాటం చేస్తూనే ఉన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో దిక్సూచిగా నిలబడిందడానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఆయన పోరాటం వల్లనే నేడు రాజకీయంగా కులాల వారిగా సీట్లు ఇచ్చే పరిస్థితికి తీసుకువచ్చింది. కనక ఉద్యమాలు చేస్తూనే ఉండాలి సమాజం కొరకు పాటుపడుతూనే ఉండాలని చెప్పి ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పోగుల రాజేష్ మాదిగ, బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప పౌర హక్కుల సంఘం నాయకులు విజయ భాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు ముక్కెరన్న, దండోరా సీనియర్ నాయకులు ఇమ్మానియేల్ మాదిగ, ముక్కెరన్న మాదిగ, డాక్టర్ రాజు మాదిగ, కొత్తపల్లి జమ్మన్న మాదిగ, పులికల్ విజయ్ మాదిగ పట్టణ ప్రముఖులు,వివిధ గ్రామాల దండోరా నాయకులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్ష గడువు పెంచాలని ఆర్డీవోకి వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** డీఎస్సీ పరీక్ష గడువు పెంచాలని కోరుతూ డీఎస్సీ అభ్యర్థులు సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన తెలుపుతూ ఆర్డిఓ శ్రీను నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్వి కల్వకుర్తి అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉద్యోగ భర్తీలను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, డీఎస్సీ చదివే అభ్యర్థులకు సమయం తక్కువగా ఉందని ఉన్న తేదీలకు బదులు మరో రెండు నెలల గడువు పెంచి తేదీలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు, గురుకులలో 2వేలకు పైగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులకు వెంటనే భర్తీ చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ, ఉపాధ్యక్షుడు నాగరాజు, అల్లుడు కృష్ణ, రాజు నాయక్, పాండు, ప్రేమ్, శ్రీవాణి, మానస, మాధవి తదితరులు ఉన్నారు.

## బిసి గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రము లో పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ని జోగులాంబ గద్వాల జిల్లా లో గల ధరూర్ మండల కేంద్రము లో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు గాను ఈ నెల 10 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దేవానందం ప్రకటనలో తెలిపారు.కళాశాలలో కోర్సు వారి గా వివరాలు : బిఏ(ఇ.పిహెచ్),బి కాం (సిఏ),బి ఎస్సీ నందు ఎంపిసి, ఎంపిసిఎస్, ఎంఎస్‌సిఎస్, ఎంఎస్‌డిఎస్, బిజెడ్ సి,ఎం జెడ్ సి,కోర్సులన్నీ ఇంగ్లీష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయి.ఆసక్తి అర్హత కలిగిన మహిళా విద్యార్థినులు ఈ నెల 10 వ తేదీన అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో పరమాల స్టేజి దగ్గర గల మహాత్మా జ్యోతిరావు పూలే బి సి గురుకుల పాఠశాల లో జరిగే స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు కాగలరని కోరారు.వివరములకు 9154102764 నెంబర్ ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి : ఎస్ ఐ జగన్మోహన్



**లింగాల, మేజర్ న్యూస్:** మైనర్ డ్రైవింగ్ చేసేవారి యొక్క వాహనాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారి వాహనాలను, నెంబర్ ప్లేట్లు లేకుండా బండి నడిపే వారి యొక్క వాహనాలను సీజ్ చేస్తామని ఎస్సై జగన్మోహన్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు లింగాల పోలీస్ స్టేషన్ పరిదిలో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి మైనర్ బాలురకు వాహనాలను ఇవ్వరాదని అన్నారు.నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాహనాలని నెంబర్ ప్లేట్లు పెట్టుకోవాలని సూచించారు. మద్యాన్ని సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే జరగరానిది ఏదైనా జరిగితే కుటుంబం రోడ్డు బారిన పడుతుందని కాబట్టి కుటుంబ సభ్యులను పరిగణలోకి తీసుకొని డ్రింక్ చేసి వాహనాలు నడప రాదని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలని, సురక్షిత ప్రయాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## మున్సిపల్ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన గార్లపాటి శ్రీనివాసులను

### - సన్మానించిన డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసు



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణ మున్సిపల్ చైర్మన్గా నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ని సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. అచ్చంపేట నగర అభివృద్ధి కోసం శక్తివంతనా లేకుండా పనిచేస్తారని నమ్మకతో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ నగర పంచాయతీ చైర్మన్ గార్లపాడు శ్రీనివాసుని నియమించడంలో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు ఎన్నిక కోసం కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ ,కాంగ్రెస్ నాయకులు ముత్యాలు ,కౌన్సిలింగ్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానం

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ - 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరణ



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మన చుట్టూ ఉన్న సమస్యలను సులభంగా పరిష్కరించే నూతన ఆవిష్కరణలపై తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే 'ఇంటింటా ఇన్నోవేటర్' కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తెలిపారు. సోమవారం ఐడిఓసీ లోని కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏం నగేష్ తో కలిసి 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ గోడపత్రిక ఆవిష్కరించారు. సాధారణ జీవనవిధానంలో వయసుతో సంబంధం లేకుండా వృత్తి, వ్యాపారాల్లో ఎదురయ్యే సమస్యలు, సవాళ్లను తమ స్వీయ ఆలోచనల ఆధారంగా స్థానికంగా ఉన్న పరికరాలతో నూతన వస్తువులను రూపొందించి ప్రదర్శించడమే దీని ఉద్దేశ్యమని తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను ఇందులో సమర్పించవచ్చని అన్నారు. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలకు ఆగస్టు 15న అవార్డు ప్రదానోత్సవం ఉంటుంది. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా ఇన్నోవేషన్ మిత్ర పేరుతో ప్రత్యేక నిపుణుల్ని నియమించినట్లు చెప్పారు. మూడు నెలల కాలానికి (జులై–సెప్టెంబర్ 2024) వీరు ఆన్–గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసి, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు మరియు గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.జిల్లాలోని ఔత్సాహికులైన ఆవిష్కర్తలు 100 పదాలతో తాము రూపొందించిన ఇన్నోవేటర్ వివరాలు, నాలుగు ఫొటోలు, 2 వీడియోలు, ఆవిష్కర్త పేరు, వయస్సు, వృత్తి, గ్రామం, జిల్లా పేరుతో ఆగస్టు 3వ తేదీ లోపు 9100678543 నెంబర్కు వాట్సప్ ద్వారా పంపాలని కోరారు. ఇందుకు సంబందించి మరింత సమాచారం కోసం వాణి బుద్దవరపు, తెలంగాణ రాష్ట్ర ఇన్నివేటివ్ సెల్ పీఆర్ మేనేజర్, pr-tsic@telangana.gov.in 9441191829 ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో ఇన్నోవేటివ్ సెల్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐజమండలానికి ప్రభుత్వ వసతి గృహాలు మంజూరు చేయాలి




**ఐజ మేజర్ న్యూస్ :** సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ పట్టణం మరియు అయిజ మండలానికి గ్రామీణ ప్రాంత విద్యార్థి, విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహ సముదాయాలు మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ బి. ఎం . సంతోష్ కు వినతి పత్రాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయిజ పట్టణంలో రెండు ప్రైవేటు బీఈడీ కళాశాలలు రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలో రెండు ప్రైవేటు ఐటిఐ కళాశాలలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల మూడు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలో సుమారు 2000 మంది విద్యార్థులు అయిజ పట్టణానికి ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రతి రోజు వస్తున్నారు. చాలామంది విద్యార్థిని విద్యార్థులు వివిధ కోర్సులలో ఉన్నత విద్యను ఆకర్షించడం కోసం దూర ప్రాంతాల నుంచి హైదపటానికి రావడం అదేవిధంగా డిగ్రీ బిఈడి వంటి కోర్సులు ఆన్లైన్లో కౌన్సిలింగ్ సీట్లు అలర్ట్ కావడం వలన వస్తున్నారు కాబట్టి అయిజ పట్టణంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వచ్చే విద్యార్థులకు గృహ సముదాయం హాస్టల్స్ కోసం గతంలో మండల పరిషత్ సర్వసభ సమావేశంలో ప్రత్యేక తీర్మానం చేయడం జరిగింది. కావున ఉన్నత విద్య ప్రోత్సహించడంలో భాగంగా బాల బాలికలకు వేరువేరుగా గృహ వసతి గృహ సముదాయములు ఏర్పాటు చేయాలని అలాగే ఇంటర్ డిగ్రీ విద్యార్థుల కోసం ప్రభుత్వ వసతి గృహ సముదాయంలో మంజూరు చేయాలని అయిజ పట్టణ, మండలం ప్రజల తరఫున వినతి పత్రం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా బిజెవైఎం అధ్యక్షులు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవాదాస్, జిల్లా నాయకులు రజక నరసింహ, మెడికొండ భీంసేన్ రావు వెంకటేష్ యాదవ్, డబ్బిలేటి నరసింహ, ఓంకార్, చంటి, నరసింహ, తిమ్మన్న తదితరులు హాజరయ్యారు.

## లోన్ ఇవ్వలేదని రోడ్డెక్కిన మహిళలు





**అమ్రాబాద్, మండలం మేజర్ న్యూస్ :** వాటర్ షెడ్ పథకం కింద తమ గ్రామాలకు వచ్చిన లోన్లలో తమ పేర్లు తొలగించారని మహిళా సంఘాల సభ్యులు రోడ్డెక్కారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిషెట్టి నాగరాజు ఆధ్వర్యంలో మద్దిమడుగు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. చెంచుల పేర్లను తొలగించి లంబాడాల పేర్లను పెట్టారని చెంచు మహిళలు ఆవేదన చెందారు. వాటర్ షెడ్ పథకం కింద తమ గ్రామాలకు లోన్లు వచ్చాయని వాటిలో కావాలనే దురుద్దేశంతో తమ పేర్లను తొలగించారని మహిళలు, చెంచు మహిళలు ఆరోపించారు. సుమారు గంట పాటు నిరసన తెలుపడంతో వాహనాలు నిలిపోయాయి. అనంతరం పోలీసుల చొరవతో ఎపిఎం రామ్ రెడ్డి ఫోన్ ద్వారా వివరణ ఇచ్చారు. జనరల్ ఎలక్షన్ కు ముందు మండలానికి వాటర్ షెడ్ గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు మండలానికి 82.49 లక్షల రూపాయలు గ్రాంట్ గా బడ్జెట్ వచ్చింది. దీనిని తిరిగి నెలవారీ వడ్డీతో విడతలవారీగా చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా ప్రక్రియ ఆగిపోయింది. త్వరలో గ్రామ సభ ఏర్పాటు చేసి సభ్యుల ఎంపిక జరపాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. దీంతో మహిళలు త్వరగా గ్రామ సభ ద్వారా సభ్యుల ఎంపిక జరిపి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో మన్ననూర్ వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించి నిరసన నిలిపేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీను, రాజు, శంకర్, చంద్రయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటించిన ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలను ప్రత్యేక గుర్తించాలి




**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రకటించిన ఏఎన్ఎం పోస్టుల్లో ఆశలను ప్రత్యేక గుర్తించాలని జోగులాంబ జిల్లా కేంద్రంలో సోమవారం డి ఎం హెచ్ ఓ శశికళ మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ సిద్ధప్ప లకు ఆశా కార్యకర్తలు వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్మెంట్ లో ఎన్నో సంవత్సరాలుగా పది సంవత్సరాలు 15 సంవత్సరాలు ఆశా కార్యకర్తలు పని చేస్తున్నాము. కనుక ఇప్పుడు జిల్లాలో ప్రకటించిన ఏ ఎన్ ఎం పోస్టుల్లో ఏఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశ కార్యకర్తలను ప్రత్యేక గుర్తించి వెయిటేజీ ఇవ్వాలని వారు ఆమెను కోరారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి కుటుంబాలను లెక్కపెట్టకుండా వైద్య అధికారుల ఆదేశానుసారం పని చేశామని అన్నారు. ఇప్పటికీ ఎన్నో సర్వేలు చేస్తూ, ఆన్లైన్ సర్వీసులు అందిస్తున్నాను ఉన్నతాధికారులు ఇప్పటికైనా గుర్తించాలని వారు కోరారు ఈ విషయమై డేమిచ్చుకో సానుకూలంగా స్పందిస్తూ మీ విషయాన్ని ఉన్నతాధికారులకు రిఫర్ చేస్తానని వారికి అన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆర్ సులోచన, శివమ్మ, జ్యోతి, లక్ష్మి, లక్ష్మీదేవిలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలి



**ఇటిక్యాల మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కేంద్రంలో సోమవారం కిసాన్ మోర్చా అధ్యర్యంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యరెడ్డి అధ్యర్యంలో ఎర్రవల్లి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధరాన్సికి బిజెపి కిసాన్ మోర్చా మండల కమిటీ మేమోరాండం సమర్పించి కాంగ్రెస్ పార్టీ చేపినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలనీ ప్రభుత్వ ని డిమాండ్ చేశారు కాంగ్రెస్ చేపినటువంటి 2లక్షల రుణమాఫీ బేషరతుగా అమలు చేయాలి. రైతు భరోసా సాగు అయ్యే ప్రతిఎకరాకి 15000 రూపాయలు వెంటనే ఇవ్వాలి. కౌలురైతుకు కూడా 15000 రూపాయలు ఆర్థిక సహాయంఇవ్వాలి. వ్యవసాయ కూలిలకు కూడా 12000 రూపాయలు వెంటనే అమలు చేయాలి అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి పంటల బీమా యోజన వెంటనే తెలంగాణలో అమలు చేయాలి ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కిషోర్ ఎర్రవల్లి మండల్ బీజేవైఎం అధ్యక్షులు %ణ%. రాజేష్సాగర్ బీజేవైఎం ఉపాధ్యక్షులు పరుశరామ్ బీజేపీ కార్యకర్తలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి : ఏవో నాగార్జున రెడ్డి



**లింగాల, మేజర్ న్యూస్:** పంటలకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడి సాధ్యమవుతుందని మం డల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి అన్నారు సోమవారం మండలం లోని సురాపూర్ శివారులో గల మొక్కజొన్న పంటలను పరిశీలించి చీడపీడల నివారణకు రైతులకు సూచనలు చేశారు. ప్రస్తుతం మండలంలో మొక్కజొన్న సాగు 6200 ఎకరాల్లో ఉంది. ఇంకా వర్షాలకు అనుగుణంగా జులై 15 తేదీ వరకు మొక్కజొన్న విత్తనం వేసుకోవచ్చు మొక్కజొన్న లో కత్తెర పురుగు ఆశించి నష్ట పరుస్తున్నందున రైతులు మందులు పిచికారీ చేసుకోవాలి.దీని నివారణకు బెంజోట్ అనే మందు ఎకరాకు 100గ్రాములు స్ప్రే చేసుకోవాలని సూచించారు. ఏఈవోలు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంటలకు సోకే తెగుల నివారణకు ఇస్తున్న సూచనలు రైతులను పాటించాలని కోరారు.

## రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



**గండీడ్ మేజర్న్యూస్:** ఎన్నికల ప్రచారంలో కాం గ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చా లని గండీడ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటయ్య ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకి రెండు లక్షల రుణమాఫీ చేయాలని,రైతు భరోసా పథకం అమలు చేసి రైతులకి, కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని, వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సంవత్సరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరమోని శ్రీనివాస్,గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరహరి రెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకటయ్య, నాయకులు వెంకటేశం,ప్రభు నాయక్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మార్గాన్ని సరిచేయాలని వినతి



**ఐజ మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపా లిటీ పరిధిలోని మాధవ్ థియేటర్ నుండి భద్ర య్య కాంప్లెక్స్ వరకు ఉన్న రోడ్డు మార్గంలో.. రోడ్డు డ్రైనేజీ కారణంగా మాధవ్ థియేటర్ సమీపంలో రోడ్డు కుదించుకు పోయింది. అట్టి రోడ్డు లేకపోవడంతో ఆ కాలనీ ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి దీనివల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావునా మున్సిపల్ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి రోడ్డు మార్గాన్ని సరిచేయాలని కోరుకుంటూ మునిసిపల్ చైర్మన్ దేవన్నకు కాలనీవాసులు వినతి పత్రం అందించారు. ఈ విషయమే మన స్పందిస్తూ త్వరలోనే రోడ్డు మార్గాన్ని సరి చేసేలా చర్యలు తీసుకుంటామని కానీ వాసులకు హామీ ఇచ్చారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి





**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** నాగర్ కర్నూల్ మునిసిపాలిటీలో ప్రజలు అధికంగా విద్యుత్, మురికి కాలువల మరియు చెత్త బండ్ల నిర్వహణపై ఫిర్యాదులు చేస్తున్నారని కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కౌన్సిలర్ల సహకారంతో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సూచించారు. సోమవారం మునిసిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర%శీ% విస్తరిస్తున్న సందర్భంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి తన వద్దకు తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. పారిశుద్ధ్యం తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించకపోతే ప్రజలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే వాటిని పరిష్కరించేందుకు రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తూ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా మెడికల్ కళాశాల స్థాయిని పెంచేందుకు 300 నుంచి 600కు అనుమతులు నివ్వడం జరిగిందని త్వరలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పూర్తి ప్రతిపాదనలను సిద్ధం చేసి అనుమతులు తీసుకుంటామని త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు. శానిటేషన్ సమస్య పట్టణంలో అధికంగా ఉందని జిల్లా ఆసుపత్రిలో కూడా నెలకొని ఉందని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని ముఖ్యంగా మున్సిపల్ అధికారులు ఫిర్యాదులకు స్పందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## బదిలీ సందర్భంగా గ్రామస్థుల సన్మానం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయు లకు చేపట్టిన సాధారణ బదిలీ లలో భాగంగా కొంకల మండల ప్రాథమిక పాఠశాల లో పన్నెండు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీ పై వెళుతున్న వెంకటనరసమ్మ (మేఘన ) ను గ్రామస్తులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమనికి నూతన ప్రధానోపాధ్యాయులు దేవేందర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కొంకలనాగేశ్వర రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాదానోపా ధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ వెంకటనరసమ్మ ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టిన తరువాత గ్రామంలో పెద్దలు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించి, రాష్ట్ర%శీ%లోని వివిధ గురుకుల పాఠశాలలకు విద్యార్థులు ఎంపిక అయ్యేటట్లు ప్రత్యేక శిక్షణను ఇవ్వడం జరిగిందని ఆమె సేవల ను కొనియాడారు. మరియు మంచు లక్ష్మి ఆధ్వర్యంలో నడుస్తున్న టీచ్ఫర్ చేంజ్ కింద పాఠశాలను చేర్పించి డిజిటల్ క్లాస్ రూమ్ను మంజూరు చేయించుకొని విద్యార్థులకు డిజిటల్ క్లాసులు కూడా నడిపారు. అంతేకాకుండా కొంకల ప్రాథమిక పాఠశాల మన ఊరు మన బడి కింద సెలెక్ట్ కావడం తో అన్నతి కాలంలోనే కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించి బడిని సుందరంగా తీర్చిదిదారు.ఉమ్మడి వడ్డేపల్లి మండలంనే నిధులను సక్రమంగా వినియోగించి పూర్తి స్థాయిలో పాఠశాల నిర్మాణం జరిగిందని అన్నారు. విద్యార్థులతో ఆమె అనుబంధం వల్ల బదిలీ పై వెళుతున్న వెంకటనరసమ్మ చూసి విద్యార్థులు కంటనీరు పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా దివాస్లో బాగంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజలు శాంతి భద్రతలకు సంబందించి ఏలాంటి పిర్యాదు చేసిన తక్షణమే పోలీస్ అధికారులు చర్యలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలకు అవసరమైనపుడు క్షణాలలో వచ్చే పోలీసు స్పందనపైనే ప్రదానంగా దృష్ట సాదిస్తానని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యలయం లో ఎస్పీ స్వయంగా ప్రజదివాస్ నిర్వహించారు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జిలను సమర్పించారు, వారినీ అప్యాయంగా పలకరించి ఓపిగ్గా సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తగు ఆదేశాలు జారి చేయటం జరిగింది. అలాగే ప్రజ ఫిర్యాదుల గురించి జిల్లా పోలీస్ కార్యాలయం లో డి.ఎస్పీ,సర్కిల్ అధికారులతో చర్చించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పోలీస్ స్టేషను లకు వచ్చిన బాదితుల ఫిర్యాదుల పై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో రిపోర్టు సబ్మిట్ చెయ్యాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులకు ప్రజలకు సంబంధాలు మెరుగుపరుస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజాదివస్ కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు గ్రామాలలో అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిన , మాదక ద్రవ్యాలు వినియోగం జరుగుతున్నా లేదా రావణ చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజాలను కోరారు. ఈ రోజు వచ్చిన 18 ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబందించి -07 పిర్యాదులు. భర్తల వేదింపులకు సంబందించి -0 2ఫిర్యాదులు. ప్లాట్స్ డబుల్ రిజిస్ట్రేషన్ కు సంబంధించి -02 ఫిర్యాదులు. ప్రేమ వివాహం చేసుకున్న అమ్మాయిని తల్లిదండ్రులు బలవంతంగా తీసుకెళ్ళారు అని, పక్కింటి వ్యక్తి వేదింపులకు గురి చేస్తున్నాడు అని, పొలం ను కౌలు తీసుకున్నా వ్యక్తి పొలంలో ఇసుక తిశాడు ఆని, అప్పుగా తీసుకున్నా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు అని -ఒక్కొక్క ఫిర్యాదు -04(మొత్తం) ఫిర్యాదులు. ఇతర అంశాలకు సంబంధించి-04 పిర్యాదులు.

## బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

### - బాల కార్మిక వ్యవస్థ నిర్ములకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి - ముస్కాన్ స్మైల్ ఎస్పై యాదయ్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆపరేషన్ ముస్కాన్ స్మైల్ టీమ్ ఎస్పై యాదయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని పలు దుకాణాలు, హెూటల్లు, మెకానిక్ షాపులలో బాల కార్మికులు పనిచేస్తున్నారా విషయాలను తెలుసుకున్నారు, ఓ బైకు మెకానిక్ షాపులో బాల కార్మికుల్ని గుర్తించి బాలుడిని నాగర్ కర్నూల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్పై యాదయ్య మాట్లాడుతూ 18 సం, లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే కేస్ తో పాటు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. బడి ఈడు పిల్లలను పనిలో పెట్టకుండా పాఠశాలలో ఉండే విధంగా చూడాలన్నారు, పిల్లల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా ప్రతి పౌరుడు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ముస్కాన్ టీమ్ ఏఎస్ఐ నరసింహ, హెడ్ కానిస్టేబుల్ పాండు నాయక్, డిసిపియు యూనిట్ జే మధుబాబు, ఎస్టేట్ లేబర్ ఆఫీసు జూనియర్ అసిస్టెంట్ సప్తగిరి, కోనేరు సంస్థ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, చైల్డ్ లైన్ ప్రతినిధి ప్రమీల, మహిళ హెూం గార్డ్ అరుణ తదితరులు ఉన్నారు.

## 'ప్రజావాణి' ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి స్వయంగా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజలు వివిధ శాఖల్లో సమస్యల పరిష్కారానికి మొత్తం 68 ఫిర్యాదులు అందాయని, వాటిని పరిష్కరించి ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ కే సీతారామా రావు, సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో చంద్రశేఖర్‌లు ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ స్థల పరిశీలన

### : ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్



**చారగొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వన మహోత్సవానికి సోమవారం ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ తల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ వన మహోత్సవ స్థలంలో మొక్కలు నాటి వాటి పెంపకానికి అనువుగా ఉన్నట్లు గుర్తించారు. మహోత్సవ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను చేయాలని పంచాయతీ కార్యదర్శి గణేష్ కు ఎంపీడీవో ఇసాక్ ఆదేశించారు.

## సత్య హరిచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్లు పంపిణీ



**చారకొండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జూపల్లిలో సత్య హరిచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్య హరిచంద్ర ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములయ్య యాదవ్ మాట్లాడుతూ సత్య హరిచంద్ర ఫౌండేషన్ ద్వారా వికలాంగులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం లో అంకిళ్ల రామస్వామి, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బూరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త రాజశేఖర్ రెడ్డి మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సుదర్శన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, విజయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎంపీ అరుణ ప్రత్యేక పూజలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం బిజెపి ఎంపీ అరుణమ్మ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. బిజెపి మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలుగా అరుణమ్మ గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి కృష్ణ మండలానికి విచ్చేసిన సందర్భంగా మండల బిజెపి నాయకులు,అర్చకులు దేవాలయ మర్యాదలతో ఆలయం వరకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎంపి అరుణమ్మ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు అరుణమ్మ కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి వేద పండితుల ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, జిల్లా నాయకులు శ్రీనివాసులు, మజ్జిగ సురేష్,జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శేఖర్ గౌడ్,అమర్ కుమార్ దీక్షిత్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, నారాయణ బట్ రాఘవేంద్ర, మాజీ ఎంపిటీసి వెంకటేష్, ,జయనంద రెడ్డి,సచిన్ బట్ , బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు,అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరణ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం యొక్క ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ అయిన 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' 6వ ఎడిషన్ ను జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆవిష్కరించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఆవిష్కర్తలు ధరకాస్తు చేసుకునే సమయం వచ్చేసిందని, ముఖ్యంగా గ్రామీణ ఆవిష్కర్తలు సాధికారత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమం తెలంగాణ అంతటా ఆవిష్కరణల కోసం పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు అంకితభావంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ అన్నారు. ఈ మేరకు ఇంటింటా ఇన్నోవేటర్ 2024 పోస్టర్ ను కలెక్టర్ లాంచ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రస్తుతం 2024 ఎడిషన్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. అన్ని వర్గాలలో ఉన్న ఆవిష్కర్తలు, ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో నివసిస్తున్న వారిని, వారి అద్భుతమైన ఆలోచనలు మరియు ప్రాజెక్టులను సమర్పించమని ప్రోత్సహిస్తున్నాము. ఈ సంవత్సరం కార్యక్రమం ఇప్పటి వరకు అత్యంత విస్తృతమైనదిగా ఉండబోతోంది, విస్తృతమైన ప్రేక్షకులను చేరుకుంటుంది మరియు మొగ్గతున్న నూతనోన్ముఖులకు బలమైన మద్దతు వ్యవస్థను అందిస్తుంది. ఈ ఏడాది వచ్చిన ఆవిష్కరణలు అన్నింటిలో, గొప్ప ఆవిష్కరణలు అన్నింటికీ ఆగస్టు 15న అవార్డు ప్రధానోత్సవం ఉంటుంది. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా విస్తృత ప్రేక్షకులను చేరుకునే దశగా మిగిలిపోతుందని హామీ ఇస్తుంది. గ్రామీణ ఆవిష్కర్తలను సాధికార పరచడంపై దృష్టి సారించి, ఈ కార్యక్రమం 33 జిల్లాలన్నింటినీ కవర్ చేయాలని, 3000లకు పైగా ఎక్కువ గ్రామ పంచాయతీలతో నిమగ్నమవ్వాలని మరియు 1 కోటికి పైగా గ్రామీణ ప్రజలతో అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏడాది కార్యక్రమంలో సరికొత్తగా జిల్లాకు ఒకరి చొప్పున 33 మంది యువ నిపుణులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తోంది – ఇన్నోవేషన్ మిత్రాలుగా. మూడు నెలల కాలానికి (జులై–సెప్టెంబర్ 2024) ఆన్-గ్రౌండ్ సమన్వయకర్తలుగా పనిచేసే ఈ మిత్రాలు, జిల్లా అధికారులు, ఎన్జీఓలు, పౌర సమాజ సంస్థలు మరియు గ్రామీణ ప్రజలతో సహా విభిన్న వాటాదారులతో నిమగ్నమవడంలో కీలక పాత్ర పోషిస్తారు. తెలంగాణ మారుమూల గ్రామాల్లో కూడా ఆవిష్కరణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సరికొత్త ఆవిష్కరణలను తీసుకురావటమే వారి లక్ష్యం. ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం దరఖాస్తు ప్రక్రియ సులువుగా, అనుకూలంగా ఉండేలా రూపొందించబడింది. ఆవిష్కర్తలు వారి దరఖాస్తులను నేరుగా వాట్సాప్ ద్వారా 9100678543 ఈ నంబరుకు పంపించవచ్చు. దయచేసి దరఖాస్తులో ఈ క్రింది సమాచారం ఉండేలా చూసుకోండి: పేరు, వయసు, ఫోటో, వృత్తి, గ్రామం, మండలం, ఆవిష్కరణ పేరు, 100 పదాలలో ఆవిష్కరణ వివరణ, ఆవిష్కరణ యొక్క నాలుగు చిత్రాలు (హై రిజల్యూషన్), ఆవిష్కరణ యొక్క విధులను ప్రదర్శించే రెండు వీడియోలు. మీ వివరాలు పంపించేందుకు ఆఖరి తేది ఆగస్టు 3, 2024. ఇతర వివరాలను తెలుసుకునేందుకు వాణి బుద్ధవారపు, మేనేజర్ తెలంగాణ రాష్ట్ర ఇన్నోవాషన్ సెల్ 9441191829 సంప్రదించాలి అన్నారు.

## గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయుడు జగదీశ్వర్‌రెడ్డి

### - మండల విద్యాధికారి జయశంకర్



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** గిరిజనవిద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయుడు జగదీశ్వర్ రెడ్డికృషిఅభినందనీయమని మండల విద్యాధికారి జయశంకర్ కొనియాడారు. గత 13 సంవత్సరాల 21 రోజుల పాటు పెద్దమందడి తండాలో ఉపాధ్యాయుడిగా పని చేసి చిమనగుంటపల్లి యుపీఎస్ పాఠశాలకు బదిలీ అయ్యాడు. ఎంఈవో జయశంకర్ మాట్లాడుతూ ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పారని, రోడ్డు సౌకర్యం సరిగా లేనప్పటి నుంచి ఈ పాఠశాలలో విధులు నిర్వహించారని, తండాలో ఒకరిగా ఉంటూ విద్యార్థులకు పాఠ్యాంశాల్లో సులువైన విద్యా బోధన చేశారని ఆయన గుర్తు చేశారు. సోమవారం పాఠశాలలో జగదీశ్వర్ రెడ్డికి విద్యార్థులు ,పెద్దమందడి తండా వాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఉపాధ్యాయుడిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భారతి ఆంజనేయుడు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ గోపాల్, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుడు రజినీకాంత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, తాండ యువకులు పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించడం శుభ పరిణామం

### - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్ గౌడ్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రత్యేక చొరవతో నేరెళ్లపల్లి గ్రామానికి 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ను మంజూరు చేయించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్లపల్లి సుధాకర్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామస్తులు, రైతన్నల తరపున కృతజ్ఞతలు తెలిపినట్లు వివరించారు. అలాగే గ్రామంలో ప్రభుత్వ భూమి ఎక్కడెక్కడ ఉన్నాయో మ్యాప్ ప్రకారం సర్వే చేసి హద్దులు పెట్టాలని బాలానగర్ తాసిల్దార్ కు సూచించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు సుధాకర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాల విద్యార్థినికి అస్వస్థత



**మద్దూరు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని మద్దూర్ గురుకుల పాఠశాలలోని కలుషిత నీటి కాలుష్యం వల్ల ఎనిమిదో తరగతి విద్యార్థి చైతన్య విద్యార్థినికి అనారోగ్య సమస్యలు తలెత్తాయి. చైతన్య మద్దూర్ గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతుంది. గురుకుల పాఠశాలలో మిషన్ భగీరథ నీటి సరఫరా కొనసాగుతుంది. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో లీకేజీలు ఉన్నాయి. వర్షాకాలం కావడం మిషన్ భగీరథ నీళ్లు తాగడంతో విద్యార్థుల్లో అస్వస్థత గురవుతున్నారు. చైతన్యని మహబూబ్ నగర్ఎస్ వి ఎస్ హాస్పిటల్ కు చికిత్సకోసం తీసుకెళ్ళారు.

## మఖ్తల్‌లో 66 తులాల బంగారం నగదు చోరీ

**మక్తల్ మేజర్ న్యూస్ :** మఖ్తల్ పట్టణంలోని సంగంబండ రోడ్ లోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. ద్వారకా నగర్ లోని రాఘవేంద్ర అనే వ్యక్తి ఇంట్లో అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తుండగా.. దొంగలు చొరబడి 66 తులాల బంగారం, 50 వేల నగదు అపహరించగా, యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలు పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



**మద్దూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రాజారత్నం మరియు సుజాత ఉపాధ్యాయులు ప్రమోషన్ ద్వారా ఎస్ జి టి నుండి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతితో బదిలీ అయ్యారు. రాజరత్నం మద్దూర్ యుపిఎస్ నుండి పెదిరిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరియు సుజాత మద్దూర్ యుపిఎస్ నుండి దమ్ గన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా మద్దూరు మండల అంబేద్కర్ యువజన సంఘం తరపున లాజర్, దాసు, కే రవి, గోపాల్, శేఖర్, ప్రవీణ్, వంశి, కృష్ణ, నవీన్, ఉపాధ్యాయులను సన్మానించారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతం



**పాలమూరు మేజర్ న్యూస్ :** పీఎం విశ్వకర్మ కింద బార్బర్లకు ఐదు రోజులపాటు నిర్వహించిన వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతం అయింది. జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ ఎన్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో సోమవారం జరిగిన వృత్తి నైపుణ్య శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఎస్బిఐ లీడ్ బ్యాంకు మేనేజర్ ముఖ్య అతిథిగా పాల్గొని పీఎం విశ్వకర్మ కింద బ్యాంకు నుంచి అందే ఆర్థిక సహాయం గురించి వివరించారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన చిట్టెం పర్ణిక రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ దగ్గర కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ సింధుజ ఎంపీడీవో సాయి ప్రకాష్ , ప్రత్యేక అధికారి మండల ప్రజా పరిషత్ ఆర్ శ్రీనివాస్ కుమార్, చిట్టి మాధవరెడ్డి, కావలి నరహరి ముదిరాజ్, నరేందర్ గౌడ్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, చిట్టెం దామోదర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మాధవి, కదిర్ పాషా, జలీల్ పాషా, ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వైయస్సార్ జయంతి

***: ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి***















**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకల సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలోని నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ లో ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా వారూ మాట్లాడుతూ. పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల కోసం వారు చేసిన సేవలు మరువలేనివని. వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని గురుకుంట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభివృద్ధికి నిరంతరంగా కృషిచేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.వ్యవసాయానికి రైతులకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్ మెంట్,మహిళలకు పావుల వడ్డీ రుణాలు,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సాగునీటి ప్రాజెక్టులు, 108,104 వాహనాలు ఏర్పాటు చేసి పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.పేదరికంతో ఏ ఒక్కరు చదువుకు దూరం కావొద్దు అనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్ మెంట్ పథకానికి రూపకల్పన చేసి ఎంతోమంది పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి వారి జీవితాలను ప్రభావితం చేసిన ఘనత ఆయనకే చెల్లింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

***వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కొరకు కృషి చేద్దాం***

***బాలనగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్***

**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసిన దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆదర్శ ముఖ్యమంత్రి అని బాలనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడిగుట్ట శంకర్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఈమేరకు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదలకు ఎంతో మేలు చేశారని, ఆరోగ్యశ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

**రేవల్లి మేజర్ న్యూస్ :** సోమవారం రోజు మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతినీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు వాడల పర్వతాలు మాట్లాడుతూ రైతులకు మహిళలకు మరియు సామాన్య కార్యకర్తలతో, ప్రజలతో వారికి అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేశారని,ఆంధ్రప్రదేశ్ లోనే ప్రజా ముఖ్యమంత్రిగా ప్రజాసేవ చేశారని, హాస్పిటల్లో ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశం కల్పించారు. రైతు సోదరులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణాలు మాఫీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకలు, సురేష్, సూధాకర్, షఫీ, హబీబ అజీమ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మక్తల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేసి, రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కొనియాడారు. వైఎస్ 75వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ తోపాటు, 108, జలయజ్ఞం పేరిట అద్భుత పథకాలను వైఎస్ అమలు చేశారని అన్నారు. వైఎస్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తే, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. వైఎస్ సంక్షేమ బాటలోనే సీఎం రేవంత్ రెడ్డి నడుస్తున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితాంతం కాంగ్రెస్ పార్టీ కోసమే పని చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, గడ్డంపల్లి హనుమంతు, కావలి తాయప్ప, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ గౌడ్, శంషుద్దీన్,బోయ వెంకటేష్, కట్టా వెంకటేష్, ఫయాజ్, రహీం పటేల్, శాలం బిన్ ఉమర్, నాగరాజు, కావలి రాజేందర్, చందాపూర్ వెంకట్రాములు, ఓబ్లేశ్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకొని చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజాపూర్ ముఖ్య కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైయస్సార్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్నారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్య విషయంలో కోటాను కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజల జీవితాలను, ఆరోగ్యాలను కాపాడిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలిచారని కొనియాడారు. అనేక అభివృద్ధి సంస్కరణలు, రాజకీయ సంస్కరణలు తీసుకువచ్చారని, పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకొని తను భౌతికంగా మరణించినా ఇంకా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

**ధన్వాడ మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ధన్వాడ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వైఎస్ఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివకుమార్ మండల అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, పూజారి కదిర్ పాషా, ఖదీర్, పట్టణ అధ్యక్షుడు జట్రం లక్ష్మయ్య గౌడ్ ,నేరటి అశోక్ ముదిరాజ్, ఒగ్గు వెంకట రాములు, టప భాస్కర్, జుట్ల మహేష్ గౌడ్, యూసుఫ్, కో ఆప్షన్ నెంబర్ తాజుద్దీన్ , ముత్యం నవీన్ ముద్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్సార్ జయంతి

**– నివాళులు అర్పించిన జె శ్రీనివాస్ రెడ్డి**

**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వైయస్సార్ చౌరస్తాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది...అనంతరం సీనియర్ నాయకులు జె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి వ్యక్తి వైయస్సార్ రైతుల కష్టాల నుంచి నడిగడ్డ ప్రాంతాన్ని సస్యశ్యామలంగా తీర్చి దిద్దారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దర్శిల్లి, దౌలన్న సీతారాములు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా పనిచేసినప్పుడు ఆయన చేసిన సేవలను స్మరింప చేసుకున్నారు ఆరోగ్యశ్రీ, 108, పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలు చిరస్థాయిగా గుర్తుండి పోయాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పీరు మేస్త్రి బాలయ్య చంద్రశేఖర్ వెంకటయ్య శాంతయ్య పార్థసారథి శంకర్ డి నాగరాజ్ యాదవ్ బాలయ్య కొంకలి కృష్ణయ్య శ్రీశైలం శివాలు జిల్లెల్ల ప్రవీణ్ కుమార్ రెడ్డి లక్ష్మణ్ వెంకటయ్య హోటల్ శ్రీ ను ఎల్లగౌడు మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పర్వతాలు గోపీనాథ్ రాము పుల్లయ్య తదితరులున్నారు.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని బస్టాండ్ కూడలిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శేఖర్, ఎజాస్, సైదులు యాదవ్, మక్బూల్, పాండురంగారెడ్డి, ఆంజనేయులు, సంతు యాదవ్, కరణ్, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, ముత్యం యాదవ్, నాని, సురేష్ తదితరులు ఉన్నారు.







**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ యాదగిరిరావు షేర్ ఖాన్ గఫూర్ వెంకటేశ్వరరావు గెలవయ్య గౌడ్ జనార్ధన్ దశరథం లక్ష్మయ్య నరేందర్ గౌడ్ పర్వతాలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.









**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరు కలిసి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త మార్కెట్ కమిటీ చైర్మన్ ,వనపర్తి మున్సిపల్ చైర్మన్ ,మున్సిపల్ కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ,మహిళ, వికలాంగుల, మత్స్యకార, సోషల్ మీడియా, యూత్ కాంగ్రెస్ ,ఎన్ ఎస్ యు ఐ ,సేవాదళ్, అన్ని వార్డుల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్ న్యూస్:** దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభివృద్ధికి నిరంతరంగా కృషిచేసిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.వ్యవసాయానికి రైతులకు ఉచిత విద్యుత్తు, ఆరోగ్యశ్రీ,ఫీజు రియంబర్స్ మెంట్,మహిళలకు పావుల వడ్డీ రుణాలు,ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,సాగునీటి ప్రాజెక్టులు, 108,104 వాహనాలు ఏర్పాటు చేసి పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు.పేదరికంతో ఏ ఒక్కరు చదువుకు దూరం కావొద్దు అనే ఉద్దేశంతో ఫీజు రియంబర్స్ మెంట్ పథకానికి రూపకల్పన చేసి ఎంతోమంది పేద విద్యార్థులను డాక్టర్స్ గా, ఇంజనీర్స్ గా తయారు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, పీసీసీ సభ్యులు నరసింహారావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,నాయకులు సుదర్శన్ రావు,మోహన్ నాయక్,భగవంతు రెడ్డి, నరసింహారెడ్డి,సిరాజ్, తిరుపతయ్య,దస్తయ్య, మల్కయ్య,టిక్యా నాయక్,కొట్య నాయక్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు చేసిన సేవలు చిరస్మరణీయమని కొని ఆడారు అలాంటి గొప్ప నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు దొరకడం మనందరి అదృష్టం అన్నారు ఈ కార్యక్రమంలో %ణజజ% జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటస్వామి, ముత్యం మాజీ సర్పంచ్ అమృత రెడ్డి, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి నజీర్, గుడ్లు నర్వ మాజీ సర్పంచ్ రామచందర్, మహదేవన్ పెట్ డిప్యూటీ సర్పంచ్ బలపిర్, అల్లిపూర్ డిప్యూటీ సర్పంచ్ వెంకట్ స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి ఈశ్వర్,వార్డు మెంబర్ పాషా, పర్వతాల్ యాదవ్, వెలుగొండ గోపాల్ రెడ్డి, భూపాల్, కారుకొండ వెంకట్ రెడ్డి, వెంకటాపూర్ వెంకటయ్య, ఖానాపూర్ బంగారయ్య, జగ్గనిరామకృష్ణ, జగ్గని సుధాకర్ కారకొండ శ్రీనివాస్ గౌడ్, బీసం మహేష్,పాలెం జెకె, లవ, కుశ , కుమ్మరి శంకరయ్య, మంగనూరు బీముడు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో వైయస్సార్ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్. మున్సిపల్ చైర్మన్ మహేష్ . మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ . సమన్వయకర్త లక్కాకుల సతీష్. మలిదశ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వైఎస్ఆర్ హయాంలో నిరుపేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు చేపట్టిన ఓఆర్ఆర్, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, ఆరోగ్యశ్రీ పథకం ఇతర మౌళిక సదుపాయాలే కారణం అన్నారు. వైఎస్ దీర్ఘకాలిక పునాదుల వల్ల ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. వైఎస్ పాలన చిరస్థాయిగా నిలుస్తుందని, వైఎస్ ఆలోచన మార్గంలో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్, కూరగాయల రవి, ఆరిఫ్,రఘు యాదవ్, వంశ మౌని మోహన్, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల మేజర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత ఆదేశానుసారం గద్వాల్ పట్టణంలోని వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది.అనంతరం సీనియర్ నాయకులు గంజిపేట్ శంకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి,రైతుల కష్టాల నుంచి నడిగడ్డ సస్యశ్యామలంగా తీర్చి దిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, గద్వాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇసాక్, ఓబిసి అధ్యక్షుడు నల్లారెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,వేణుగోపాల్,బాబర్, నాగిరెడ్డి,మురళీ, కోటేశ్, సురేష్, సుకూర్, నందు, సంగాల నర్సింహులు,షేక్ జమాల్, దినేష్,కిఫాయత్, గోవిందు,లక్ష్మణ్,కౌసర్ బేగ్, రమేష్, కుర్మన్న, ఇలియాస్, సత్యం, ధర్మ నాయుడు, రిజ్వాన్, చాంద్,ఫయాజ్,శ్రీను,నవీద్,అసాద్ ఉల్ల మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చారకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య గౌడ్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరటి శివ, మండల మైనార్టీ అధ్యక్షుడు సత్తార్, నాయకులు జెసి వెంకటయ్య గౌడ్, ఏలే సుదర్శన్ ,కుకూడాల శ్రీను, ప్రశాంత్ నాయక్, జర్పాటి కొండల్, చారకొండ విజయ్, రామకృష్ణ గౌడ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రమాదం, పెచ్చులూడిన పైకప్పు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో ఉన్న ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (హాస్పిటల్) లో ఉన్న ఒపీ విభాగంలో ప్రమాదవశత్తు పై కప్పు పెచ్చులు ఉడిపడిన సంఘటన సోమవారం జరిగింది. ప్రమాద వివరాలు ఇలా ఉన్నవి, ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం సుమారు 20 సంవత్సరాల జరిగింది. కానీ నిర్వహణ లోపం వాళ్ళ గత రెండు మూడు సంవత్సరాలనుండి పై కప్పు అప్పుడప్పుడు పెచ్చులు రాలి పడిపోవడం జరుగుతువస్తుంది. కాగా సోమవారం సుమారు 3 గంటల ప్రాంతంలో ఒపీ విభాగం లో పెచ్చులు ఊడి సిమెంట్ దిబ్బలు కింద పడిపోవడం జరిగింది. మధ్యాహం సమయం కావడం తో అక్కడ రోగులు ఎవరు లేక పోవడం వల్ల ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు అని అందరు ఊపిరి పీల్చుకున్నారు.కానీ హాస్పిటల్ కు వచ్చే రోగులు, వారి సహాయకులు, హాస్పిటల్ సిబ్బంది ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నారు. ఇక నైనా అధికారులు స్పందించి తగు జాగ్రత్తలు తీసుకుని మరమ్మతులు నిర్వహించాలి అని హాస్పిటల్ కు వచ్చే రోగులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై హాస్పిటల్ సుపేరేండెంట్ డా రాజ్ కుమార్ ను సంప్రదించగా, అయన మాట్లాడుతూ హాస్పిటల్ లో ఉన్న పై కప్పు విషయమై సంబంధిత పై అధికారుల కు పలుసార్లు తెలిపామని చెప్పారు, ఈ సమస్యను త్వరగానే పరిష్కరించేవిధంగా చర్యలు చేయడుతున్నట్టు తెలిపారు.

## ప్రజావాణి ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్ అధికారులను ఆదేశించారు. సోమ వారం ఉదయం ఐ.డి ఓ సి ప్రజావాణి హాల్లో, జడ్పీ సీఈఓ యాదయ్యతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని, పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు, లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 50 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి తహసిల్దార్ కేసి ప్రమీల



**చారకొండ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని మండలంలోని ప్రజలు రైతులు సద్విని యోగం చేసుకోవాలని తాహసిల్దార్ కేసి ప్రమీల అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కేసి ప్రమీల మాట్లాడుతూ ప్రజావాణికి మండలంలోని ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. మండలం లోని ప్రజలు రైతులు ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలని వాటిని సంబంధించిన అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని అన్నారు. మండలంలోని తిమ్మాయిపల్లికి చెందిన కొండ్రెడ్డి లక్ష్మయ్య తన తండ్రి పెంటయ్య పేరు మీద ఉన్న లావాను పట్టా భూమిని విరాసత్ చేయాలని దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తహసిల్దార్ కేసి ప్రమీల అన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి సూచించారు. మంగళవారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్ నగర్ పర్యటన సందర్భంగా సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్, మొక్కలు నాటే కార్యక్రమం, మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవం, అధికారులతో సమీక్ష సమావేశం తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదనీ పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. మోహన్ రావు, జిల్లా ఎస్పీ డి. జానకి, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్సార్ పేదల పక్షపాతి

### - ఆయన హాయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

### - వైయస్ఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేదల పక్షపాతి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన ముఖ్యమంత్రిగా ప్రారంభించిన పలు సంక్షేమ పథకాలు ఎంతో మంది పేదల జీవితాలలో వెలుగులు నింపాయని , కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొనియాడారు. సోమవారం డాక్టర్ వైయస్సార్ 75వ జయంతి సందర్భంగా హైదరాబాద్ మాదాపూర్ లో గల అయ్యప్ప సొసైటీలో వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి వైయస్సార్ చేసిన సేవలు మరువలేనివని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాగునీటి రంగానికి ,పేదల వైద్యానికి రాజశేఖర్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి , కాలువలు తవ్వడంతో పాటు, ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించి ఎంతో మంది పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్, ప్రేమ్ యాదవ్, డి.నగేష్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సాయిచరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యంపీ డీకే అరుణకు ఘన స్వాగతం



**మక్తల్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ యంపీగా విజయం సాధించి, పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా మక్తల్ పట్టణానికి వచ్చిన సందర్భంగా డీకే అరుణకు బీజేపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి పాత బజార్, ఆజాద్ నగర్ మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు వచ్చి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ద్వారక ఫంక్షన్ హాల్ లో జరిగిన సభలో బీజేపీ నేతలు యంపీ డీకే అరుణకు పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యంపీ డీకే అరుణ మాట్లాడుతూ... మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఎన్నికల్లో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య, జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, ఉట్కూర్ భాస్కర్, శంకరోళ్ల రవికుమార్, లక్ష్మీ కాంత్ రెడ్డి,కర్ని స్వామి, కల్లూరి నాగప్ప, దేవరింటి నర్సింహ రెడ్డి, బల్ రాం రెడ్డి, అఖిల రాజశేఖరరెడ్డి, మాజీ ఎంపీపీ శ్యామలమ్మ, సోమశేఖర్ గౌడ్, చిట్యాల లక్ష్మణ్, మున్సిపల్ వార్డు మెంబర్లు, కార్యకర్తలు రాజు గౌడ్, గూరకొండ రాజు,కుర్వ లింగం, నగేశ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఒకటవ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల వితరణ



**మక్తల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని చిట్యాలప్రాథమికోన్నత పాఠశాలలో చిట్యాల గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు రాత్లావత్ తిరుమల, డి.వెంకటేష్‌ల కుమారుడు డి.గౌతమ్ తేజ, జన్మదినాన్ని పురస్కరించుకొని తన సొంత ఊరి పాఠశాలలో చదువుకుంటున్న ఒకటవ తరగతి ఇరవై మంది విద్యార్థులకు బ్యాగ్స్‌ను పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.వెంకటయ్య గౌడ్ సీనియర్ ఉపాధ్యాయులు గుడెబల్లూరు ఎల్లప్ప, చిట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత చేతుల మీదుగా పిల్లలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విధుర్ కుమార్ వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757